# ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం



బాన్సువాడలో ప్రచారంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, మైనార్టీ నాయకులు



బాన్సువాడ పట్టణంలోని 8వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇబ్రహీంపేట్‌లో కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న సర్పంచ్ నారాయణరెడ్డి

- మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ/బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బాన్సువాడతోపాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, కౌన్సిలర్ రమాదేవి, కిరణ్‌కుమార్, గైక్వాడ్ రుక్మిణి, వెంకటేశ్, రవీందర్ రెడ్డి, యూనుస్, ప్రతిమారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, పార్టీ వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు. బాన్సువాడ రూరల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఇబ్రహీంపేట్‌లో సర్పంచ్ నారాయణరెడ్డి కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, రఘురామయ్య, శ్రావణి, సాయిలు యాదవ్, శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, భీంసింగ్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సాయిలు, సాయాగౌడ్, పండరి, రమేశ్, రాజేశ్వర్ గౌడ్, దేవేందర్‌రెడ్డి, గోపన్‌పల్లి సాయిలు, జలీల్, హైమద్, మన్నె చిన్న సాయిలు, నాగభూషణం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని 8వ వార్డులో స్థానిక కౌన్సిలర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు సాయిలు, నాయకులు మల్లూరి సాయిలు, వినోద్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార హోరు.. బీఆర్ఎస్ జోరు

- సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం



కామారెడ్డిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీబీపేట్/కామారెడ్డి రూరల్/దోమకొండ రూరల్/కామారెడ్డి/రాజంపేట్, అక్టోబర్ 28 : జిల్లా కేంద్రంతోపాటు పలు మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు శనివారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలా లు అందాయని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఇంటింటికీ తిరిగి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. బీబీపేట్‌తోపాటు అన్ని గ్రా మాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీబీపేట్, తుజాల్‌పూర్‌లో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టితో గెలిపించాలని జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రాసేనారెడ్డి అన్నారు. ఉప్పర్‌పల్లిలో ఎంపీపీ బాలమణి, జనగామలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు రేణుకాదేవిమాతకు ప్రత్యేక పూజలు చేసి ప్రచారం నిర్వహించారు. గర్గుల్‌లో సర్పంచ్ రవితేజ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. తిమ్మక్కపల్లిలో వైస్ ఎంపీపీ నరేశ్‌కుమార్, సర్పంచ్ జ్ఞానేశ్వర్, ఉపసర్పంచ్ ప్రశాంత్, భిక్కనూరులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాజంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన వధూవరులతో ప్రచారాన్ని ప్రారంభించారు. దోమకొండతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కామారెడ్డిలోని 32, 36వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు.



బీబీపేటలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రాసేనారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



భిక్కనూరులో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు



గర్గుల్ గ్రామంలో..



రాజంపేట్‌లో నూతన వధూవరులకు మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ పథకాలు ప్రజలకు వివరించాలి

బాన్సువాడ, అక్టోబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా, రైతు సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలోని స్పీకర్ స్వగృహంలో నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో స్పీకర్ శనివారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బాన్సువాడలో ప్రతి గల్లీలో కోట్లాది రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. ఈ నెల 30 నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చేల చూడాలని చెప్పారు. సమావేశంలో ద్వితీయ శ్రేణి నాయకులు, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, గోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మోహన్‌నాయక్, వైస్ చైర్మన్ రాజు, కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

## రూ.లక్షా 75వేలు స్వాధీనం

నస్రుల్లాబాద్, అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద ఎస్సై లావణ్య వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తీసుకెళ్తున్న వారి వద్ద నుంచి రూ.లక్షా 75వేలను అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు.

## భవిష్యత్తు తరాలకు ఆడ పిల్లలు పట్టు కొమ్మలు

కామారెడ్డి, అక్టోబర్ 28 : జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావ్ బేటీ పడావ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డిలో ప్రభుత్వ దవాఖాలో ఆడ పిల్లలను కన్న తల్లులను జిల్లా సంక్షేమ అధికారి బావయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఆడ పిల్లలకు చాలా ముఖ్య పాత్ర ఉందని, భవిష్యత్తు తరాలకు ఆడ పిల్లలు పట్టు కొమ్మలని అన్నారు. ఆర్ఎం డాక్టర్ సుజాత, నర్సులు, జిల్లా మహిళా శాఖ సంక్షేమ శాఖ సిబ్బంది అశోక్, నరేశ్, సౌందర్య, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి



మాట్లాడుతున్న రైతుబంధు జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 28 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30న బాన్సువాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలిరావాలని రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ దుద్దాల అంజిరెడ్డి అన్నారు. మండలంలోని బోర్లం గ్రామంలో బోర్లం, బోర్లం క్యాంపునకు చెందిన బీఆర్ఎస్ నాయకులతో శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలను తరలించేలా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీశైలం, గోపన్‌పల్లి సాయిలు, శ్రీనివాస్, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, జలీల్, అమీన్, మహబూబ్, చందర్, జీవన్, మమ్మయి కాశీరాం, పుట్టిలక్ష్మణ్, హన్మాండ్లు, సిద్దు, ఆనంద్, నాగభూషణం, మెహరాజ్, సత్యం, సాయిరెడ్డి, భీంసింగ్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణపై శిక్షణ



బాన్సువాడలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో భుజంగరావు

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 28 : బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నిర్వాహణపై శనివారం మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులు (పీవో) అసిస్టెంట్ పోలింగ్ అధికారు(ఏపీవోలు)లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులకు బాన్సువాడ ఆర్డీవో భుజంగ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికల నిర్వాహణ, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల సిబ్బంది విధులపై వివరించారు. ఈవీఎంలను తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన నాటి నుంచి వాటిని భద్రపరిచే కేంద్రాలకు తీసుకొచ్చే వరకు అప్రమత్తతో వ్యవహరించాలని పోలింగ్ సిబ్బందికి సూచించారు. శిక్షణ తరగతులలో తహసీల్దార్ వరప్రసాద్, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

### పీవో, ఏపీవోలకు ఒక్కరోజు శిక్షణ

బాన్సువాడ, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికలు, ఈవీఎంల నిర్వహణ తదితర అంశాలపై బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని ప్రొసీడింగ్, అసిస్టెంట్ ప్రొసిడింగ్ అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి భుజంగరావు అధికారులకు అవగాహన కల్పించారు. వెంట బాన్సువాడ తహసీల్దార్ వరప్రసాద్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

భిక్కనూరు, అక్టోబర్ 28 : జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం భిక్కనూరు రైతు వేదికలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల హక్కులు, చట్టాల గురించి వివరించారు. నకిలీ విత్తనాలు, దళారుల మోసాలను న్యాయపరంగా ఏవిధంగా ఎదుర్కోవాలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.బీ రమేశ్‌చంద్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మోహన్ రావు, చిరంజీవి, ఏవో రాధారెడ్డి, పారా లీగల్ వలంటీర్లు సంతోష్‌రెడ్డి, నరేశ్, ఏఈవోలు వినోద్ గౌడ్, ఆనంద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.